క్రమశిక్షణతో చదువాలి

బాలల దినోత్సవం సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

స్వీట్స్ పంచుతున్న కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి

రహ్మత్‌నగర్‌లో మిఠాయిలు పంచుతున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

బంజారాహిల్ : బాలల దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ రోడ్ నం.14లోని నంది నగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి చిన్నారులకు బహుమతులు పంచిణీ చేశారు. వారితో కలిసి కేక్ కట్ చేసి సంబురాల్లో పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 14 : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అత్తాపూర్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శ్రీలత అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యతో ఉంటుందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచిపేరు తేవాలన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ జయంతిని పురస్కరించుకోని గురువారం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడం జరుగుతుందన్నారు. విశాలమైన క్రీడాస్థలాలతో పాటు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.సాయిప్రసాద్ రావు, రిజ్వానబేగం, శ్రీనివాస్‌సాగర్, రంగారెడ్డి, రోజారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

అత్తాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవంలో పాల్గొన్న హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు

రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో..

ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయాలి

వెంగళరావునగర్, నవంబర్ 14 : దేశ ఉజ్వల భవిష్యత్ బాలల చేతుల్లోనే ఉందని.. నేటి బలలే రేపటి పౌరులని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ రోడ్డు నం.12 లో పాఠశాల పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు.

బండ్లగూడ :జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని రాజేంద్రనగర్ గంధ్రాలయంలో నిర్వాహకులు పచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం నర్సింహులు, పి.రమేశ్ , రక్షణ శాఖ విశ్రాంతి అధికారి బి.వి.రావు, ఆశవర్కర్ మీనా కుమారి, పాఠకులు శాశంక్‌మౌలి, చతుర్వేది, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

జూబ్లీహిల్స్,నవంబర్14 : రహ్మత్‌నగర్ డివిజన్‌లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఎస్‌పీఆర్ హిల్స్‌లోని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ ట్రయల్‌రన్ ప్రారంభం

జూబ్లీహిల్స్, నవంబర్ 14 : రహ్మత్‌నగర్ డివిజన్‌లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు త్వరలో తీరనున్నట్లు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎస్‌పీఆర్ హిల్స్‌లోని నూతన రిజర్వాయర్ ట్రయల్ రన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో జలమండలి సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

మైలార్‌దేవ్‌పల్లి : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ తెలిపారు. గురువారం కాటేదాన్ ప్రాంతంలో వాహనాల స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. లైసెన్స్, సరైన దస్తావేజులు లేకుండా నడిపిస్తున్న 40 ఆటోలను ట్రాఫిక్ పోలీసులతో కలిసి సీజ్ చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు.

చింతల్‌మెట్‌లో తనిఖీలు

బండ్లగూడ, నవంబర్ 14 : శాంతి భద్రతల నేపథ్యంలో వాహనాలు తనిఖీ చేస్తున్నామని అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకటరామిరెడ్డి అన్నారు. ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్ పోలీసులతో కలిసి చింతల్‌మెట్ కూడలి వద్ద వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను చూపని వారికి చలానాలు విధించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అత్తాపూర్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్ భానోదయ స్కూల్ సమీపంలో గురువారం రూ.22 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి మొండ్ర కొమురయ్య, వనం శ్రీరామ్‌రెడ్డి, లక్కన్‌సింగ్, ముఖేశ్, బీరధర్, విజయ్ రావత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.

- మైలార్‌దేవ్‌పల్లి

హైడ్రా ట్రాఫిక్ వలంటీర్లకు అవగాహన

ప్రధాన రహదారులు, కూడళ్లవద్ద ట్రాఫిక్ సమస్యలను తగ్గించే ఉద్దేశ్యంతో ఇటీవల నియమించిన హైడ్రా ట్రాఫిక్ వలంటీర్లకు వెస్ట్‌జోన్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే అవగాహన కల్పించారు. గురువారం నాగార్జున సర్కిల్ వద్ద హైడ్రా ట్రాఫిక్ వలంటీర్లకు డీసీపీ సూచనలు చేశారు. సిగ్నళ్ల వద్ద ఫ్రీ లెఫ్ట్‌లో వాహనాలు నిలుపకుండా చూడాలని, రాంగ్‌రూట్‌లో వచ్చేవారిని గుర్తించి వెనక్కి పంపాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఫొటో తీసి అక్కడున్న ట్రాఫిక్ పోలీసులకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ పాల్గొన్నారు.

- బంజారాహిల్స్

మహాసభలను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి నరసింహ

హిమాయత్‌నగర్, నవంబర్ 14 : రాష్ట్రంలోని వైద్యవిభాగం ఎన్‌హెచ్ఎం స్కీంలో పని చేసే రెండవ ఏఎన్ఎంల ప్రథమ మహాసభలను ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా, శంషాబాద్‌లోని ఎలైట్ హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ తెలిపారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో మహాసభల ఏర్పాట్లపై ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ.. 17 ఏండ్లుగా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు వివిధ రకాల సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త పథకాలను తీసుకువచ్చి ప్రభుత్వం అధిక పనిభారం మోపుతుందని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మహాసభలకు రెండవ ఏఎన్ఎంలు అధిక సంఖ్యల్లో తరలి వచ్చి విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో రెండవ ఏఎన్ఎం సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తోట రామాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ్యామల, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, నాయకురాలు పద్మ, సువర్ణ పాల్గొన్నారు.

ఖైరతాబాద్, నవంబర్ 14 : ప్రపంచ మధుమేహ నివారణ దినం సందర్భంగా గురువారం నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజా వద్ద డాక్టర్ మోహన్స్ డయాబెటీస్ స్పెషాలిటీ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సైక్లాథాన్ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ వి. అభినవ్ రెడ్డి, డాక్టర్ శాంతిలాల్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ అనూష, డాక్టర్ కరీముద్దీన్ పాల్గొన్నారు.

పేదల శ్రేయస్సుకు సంక్షేమ పథకాలు

పేదల శ్రేయస్సుకు సంక్షేమ పథకాలు దోహదపడతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. పలు డివిజన్లకు చెందిన 80 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం ఆదర్శ్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత యాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, భరతీనాయక్, షరీఫ్, రాములు, మహేందర్ బాబు,జావీద్,దీప పాల్గొన్నారు.

- హిమాయత్ నగర్

మహిళ అదృశ్యం

శంషాబాద్ రూరల్, నవంబర్ 14 : మహిళ అదృశ్యమైన ఘటన గురువారం శంషాబాద్ రూరల్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రామంజాపూర్ తండాకు చెందిన ముడావత్ సురేశ్, భార్య ధూళి ఈ నెల 10న వారి స్వగ్రామం నుంచి శంషాబాద్ రావడానికి రామంజాపూర్ వద్ద సాయంత్రం 4:30 గంటలకు బస్సు ఎక్కి శంషాబాద్‌కు వచ్చారు. శంషాబాద్‌లో సురేశ్ బస్సుదిగి చూడగా ఆమె ఎక్కడో మధ్యలో దిగిపోయింది. భర్తకు తెలియకుండా వెళ్లిపోవడంతో అతడు చుట్టు పక్కల ఎక్కడ వెతికిన ఫలితం లేకపోవడంతో గురువారం శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

పార్కుల ఆధునీకరణకు చర్యలు తీసుకోండి

కార్పొరేటర్ దేదీప్య విజయ్‌తో కలిసి సమస్యలు తెలుసుకుంటున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

జూబ్లీహిల్స్, నవంబర్ 14 : యూసుఫ్‌గూడ సర్కిల్‌లో పార్కుల సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పచ్చదనానికి నిలయంగా.. పార్కులకు నెలవుగా ఉన్న వెంగళరావునగర్ డివిజన్‌లో కాలనీ పార్కుల ఆధునీకరణతో పాటు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గురువారం కార్పొరేటర్ దేదీప్య విజయ్ ప్రతిపాదనల మేరకు 19 వ సర్కిల్ డీసీ జాకియా సుల్తానా, ఈఈ రాజ్ కుమార్ బృందంతో వెంగళరావునగర్, మధురానగర్, సిద్ధార్థ్ నగర్ పార్కులను సందర్శించారు. వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్‌లు, కుటుంబ సమేతంగా ఆహ్లాదం పొందేలా బెంచీల ఏర్పాటు, చిన్నపిల్లల ఆటవస్తువులతో ప్లే ఏరియాలు, విద్యుద్దీపాలు, స్థలం ఉన్నచోట ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయాలని సూచించారు. దీంతోపాటు వెంగళరావునగర్ డివిజన్‌లో అవసరమైనచోట రోడ్లు.. పుట్‌పాత్‌ల అభివృద్ధి చేపట్టాలని.. డ్రైన్‌లు.. నాలాలను విస్తరించాలని అధికారులకు సూచించారు. రహ్మత్‌నగర్ ఫిష్ మార్కెట్ వద్ద రోడ్ క్రాసింగ్ బ్రిడ్జ్ ఏర్పాటు, ఎస్ఆర్ నగర్ ఫీడర్ రోడ్, సిద్ధార్థ్ నగర్ 'ఈ' బ్లాక్ సీసీ రోడ్‌లను పరిశీలించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యూబీడీ మేనేజర్ ఎస్.విక్రమ్ చంద్ర, సూపర్‌వైజర్ మహబూబ్ అలీ, ఇంజినీరింగ్ డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు, జీహెచ్ఎంసీ ఎలక్ట్రికల్ డిప్యూటీ ఈఈ మల్లికార్జున్, ఏఎంఓహెచ్ డాక్టర్ సాల్మన్, ఎంటామాలజీ ఏఈ సావిత్రి, పార్కుల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

మణికొండ : మధుమేహ నివారణ దినం పురస్కరించుకుని మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్ టౌన్‌షిప్ ఎంజీ పార్క్‌లో అపోలో షుగర్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ వి.దీప్తి మన్నం పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో టౌన్‌షిప్ పరిధిలోని వందలాది మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.

మధుమేహంపై అవగాహన

ఎర్రగడ్డ : మధుమేహ నివారణ దినం సందర్భంగా బోరబండ స్వరాజ్ నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాన్ ఆధ్వర్యంలో డయాబెటిస్ రకాలు, లక్షణాలు, కారణాలు, జాగ్రత్తలు తెలిపారు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ దవాఖానలలో ఉచితంగా పరీక్షలు, చికిత్స, మందులు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర సర్వే


మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఇంటిలో సర్వే చేసేందుకు వచ్చిన సిబ్బంది

సినీహీరో ఆర్యన్ రాజేష్ నివాసంలో వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

మణికొండ, నవంబర్ 14 : తెలంగాణ సర్కారు చేపడుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ కుటుంబ సర్వేలు కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం మణికొండ మున్సిపాలిటీలో అధికారులు పలువురు ప్రముఖుల ఇండ్లలో సర్వేలు చేపట్టారు. మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్‌రావు ఇంటికి వెళ్లిన అధికారులు వారి కుటుంబ వివరాలు, ఆధార్, ఇతర అంశాలను అడిగి నమోదు చేసుకున్నారు. సర్వే చేస్తున్న సమయంలో ప్రజల నుంచి ఏవిధమైన స్పందన వస్తుందని ఎంపీ రఘునందన్‌రావు అధికారులను అడిగినట్లు తెలిసింది. పుప్పాలగూడలోని లాన్సం ఇటానియా అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న సినీ హీరో ఆర్యన్‌రాజేష్ కుటుంబసభ్యుల వివరాలు తెలిపారు.

ఇంటింటి సర్వేపై సమీక్షా సమావేశం

బండ్లగూడ, నవంబర్ 14 : ఇంటింటి సర్వేను సమగ్రంగా చేపట్టాలని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అన్నారు. గురువారం డీసీ సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సర్వేలో ఎదురౌతున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సర్వే అంశాలపై సూచనలు చేస్తూ వారికి ప్రోత్సాహాన్ని నింపారు.

బండ్లగూడలో..

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంటింటి సర్వేను కమిషనర్ శరత్‌చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులకు తగిన సూచనలు చేస్తు సర్వే నిర్వహించారు.

సర్వే సమగ్రంగా చేపట్టాలి

జూబ్లీహిల్స్, నవంబర్ 14 : కుటుంబ సర్వే సమగ్రంగా చేపట్టాలని స్పెషల్ నోడల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి సూచించారు. గురువారం యూసుఫ్‌గూడ సర్కిల్ వినాయక్‌నగర్, కార్మిక నగర్‌లో సర్వే తీరును పరిశీలించారు. సర్వే చేపడుతున్న తీరును అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బాలరాజు ఆయనకు వివరించారు. ఎంటామాలజీ సూపర్‌వైజర్ హరిప్రసాద్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

కార్తీకమాస రెడ్డి ఆత్మీయ సమ్మేళనం


రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస సమ్మేళనంలో పాల్గొన్న కుటుంబాలు

మణికొండ, నవంబర్ 14 : మణికొండ మున్సిపాలిటీ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ కార్తీకమాస సమ్మేళనం నిర్వహించారు. అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నార్సింగి కేపీఎంఆర్ ప్రైమ్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమానికి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు హాజరై పరిచయాలు పంచుకున్నారు. రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలను ఆదుకోవడం, విద్యార్థులకు చేయూతనందించడం చేస్తున్నామని అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీపతిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, శరత్‌రెడ్డి, రమణారెడ్డి, బాల్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటరమణ రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, కిషన్‌రెడ్డి, లవన్‌కుమార్ రెడ్డి, సైదిరెడ్డి, శైలజారెడ్డి ప్రియారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదానికి కారణమైన ఆటోడ్రైవర్‌పై..

బంజారాహిల్స్ : ప్రమాదానికి కారణమైన ఆటోడ్రైవర్‌పై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మేగావి వెల్‌నెస్ సెంటర్‌లో పనిచేస్తున్న సప్నా జైన్ తన కుమార్తె అపేక్షాజైన్‌తో 8వ తేదీన ఆటోలో ఇంటికి బయలుదేరారు. విగ్రహాల చౌరస్తా వద్ద ర్యాష్ డ్రైవింగ్‌తో రాంగ్‌రూట్‌లో వెళ్లడంతో ఓ బీఎండబ్ల్యూ కారు ఢీకొట్టింది. ఆటో బోల్తా పడడంతో అపేక్షా జైన్ కాళ్లతో పాటు తల, ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను దవాఖానలో చేర్పించారు. ప్రమాదానికి కారణమైన ఆటోడ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలంటూ సప్నా జైన్ గురువారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉన్నది.

చినుకు పడలేదు.. వరదలా మురుగు

పంజాగుట్ట ప్రధాన రహదారిపై..

ఖైరతాబాద్, నవంబర్ 14 : చినుకు పడలేదు..భారీ వర్షం అంతకన్నా కాదు.. పంజాగుట్ట ప్రధాన రహదారిపై మురుగునీరు వరదలను తలపించింది. ఫలితంగా గంటల సేపు ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. వివరాల్లోకి వెళితే.. పంజాగుట్ట హైదరాబాద్ సెంట్రల్ మాల్ వద్ద ఓ మ్యాన్ హోల్ నుంచి వచ్చిన నీరు ఏరులా మారింది. గ్యాలెన్ల కొద్ది వ్యర్థాలతో కూడిన మురుగునీరు రోడ్డుపైకి చేరింది. సెంట్రల్ మాల్ నుంచి కుమ్మరిబస్తీ మీదుగా యశోద దవాఖాన లేన్ వరకు రోడ్డుపై నీరు ప్రవహించింది. అమీర్‌పేట్ నుంచి పంజాగుట్ట మీదుగా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఒక్కసారిగా మురుగునీరు రోడ్డు సగభాగాన్ని ఆక్రమించడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పాదచారుల పరిస్థితి వర్ణణాతీతం. వాహనాల రద్దీ ఉండడంతో అనేక మంది మురుగునీరు మీద పడి సతమతమయ్యారు.

ట్రాఫిక్ మళ్లింపు..

రోడ్డుపై భారీగా నీరు చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జలమండలి అధికారులు ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించగా, ట్రాఫిక్‌కు క్రమబద్ధీకరించారు. కొన్ని వాహనాలను వేరే వైపు నుంచి మళ్లించారు. అక్కడికి చేరుకొని వారి సమన్వయంతో జెట్టింగ్ మిషన్లు తెప్పించి గంటన్నర సేపు శ్రమించి నీటిని క్రమబద్ధీకరించారు. పాత లైన్లు కావడంతో పాటు వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తిందని వాటర్ వర్క్స్ అధికారులు తెలిపారు.

మెరుగైన వైద్యం అందించాలి

మణికొండ, నవంబర్ 14 : వైద్యులు మెరుగైన వైద్యం చికిత్సలందించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. అల్కాపూర్ టౌన్ షిప్ రోడ్ నం. 8లో గురువారం శ్రీరామ్ క్లీనిక్ (పీడియాట్రిక్స్)ను ప్రారంభించారు. నిర్వహకులు డాక్టర్ శ్రీనివాస్ బోగ, డాక్టర్ ఉమామహేశ్వరి దవాఖానలో అత్యాధునిక వసతులున్నాయన్నారు.

బీఎన్ఎస్ సెక్షన్ 111ను దుర్వినియోగం చేస్తున్నారు

ఖైరతాబాద్, నవంబర్ 14 : బీఎన్ఎస్ 111 సెక్షన్ కొందరు దుర్వినియోగం చేస్తున్నారని ఏపీ ఇంటలెక్చువల్ అండ్ సిటిజన్స్ ఫోరం చైర్మన్, సీనియర్ జర్నలిస్టు విజయ్ బాబు అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జర్నలిజంలో సుదీర్ఘ సేవలందించానని, ఏది మాట్లాడినా రాజకీయ రంగు పూస్తున్నారన్నారు.బీఎన్ఎస్ 111 సెక్షన్ భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించేలా ఉందన్నారు. చట్టాల దుర్వినియోగంపై సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామన్నారు.